సూర్య
18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 2 అక్టోబర్ 2024 పేజీలు 8

## సుప్రీం వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి స్పందన



సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. తిరుమల పర్యటన నిమిత్తం గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. తిరుమల లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎక్కడా చెప్పలేదని అన్నారు. విచారణ జరుగుతున్న సమయంలో తమకు అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే న్యాయమూర్తులు అలా చెప్పి ఉంటారని తాను అనుకుంటున్నట్లు వివరించారు.

(గన్నవరం, అక్టోబర్ 1, మేజర్ న్యూస్)

### మచిలీపట్నం - రేపల్లె రైల్వేలైన్ నిర్మాణానికి

# తొలి అడుగు

- త్వరలోనే రైల్వే లైన్ ఏర్పాటుకి సంబంధించి సర్వే, డీపీఆర్ తయారీ చర్యలు
- మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ అంశంపై మంత్రి అశ్వినీ వైష్ణవ్, అధికారులు సానుకూలంగా ఉన్నారు
- మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు ఈ లైన్ పొడిగించాలని కోరాం
- ఎంపీ వల్లభనేని బాలశౌరి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా దివిసీన ప్రజల దశాబ్దాల చిరకాల కోరిక, కల అయిన మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణానికి తొలి అడుగు పడిందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. మంగళవారం మచిలీపట్నంలోని

2లో



### మచిలీపట్నంలో..

## నేడు సీఎం పర్యటన

- స్వచ్ఛతాహి సేవాలో పాల్గొనున్న చంద్రబాబు
- పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

7

## డ్రెయిన్ల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి



- ముంపు సమస్య శాశ్వత పరిష్కారంలో భాగంగా చర్యలు
- రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతిపై ప్రతి నెలా సమావేశాలు
- అర్బన్ పరిధిలో ఈ నెల 3, 4 తేదీల్లో ఉమ్మడి తనిఖీల నిర్వహణ
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** ఇటీవల వరద ముంపుతో విజయవాడ, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారని.. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని, ఇందులో భాగంగా డ్రెయిన్ల వ్యవస్థపై దృష్టిసారించామని, ఈ నెల 3, 4 తేదీల్లో ఉమ్మడి తనిఖీలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన,

మిగతా 2లో...

### మహానగరంగా

# మచిలీపట్నం



- కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నగరంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- పింఛన్ అందుకున్న వాళ్ల కళ్ళలో ఆనందం వెలకట్టలేనిది
- మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పట్టణాన్ని మహా నగరంగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం నగరంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావులతో కలిసి నగరంలోని 28వ డివిజన్లో పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. 28వ డివిజన్లోని పచ్చమేడ సెంటర్లో గౌస్ మహమ్మదీన్ వికలాంగు పింఛన్, బీబీ జాన్ వృద్ధాప్య పింఛన్, అదే డివిజన్లోని అమృతపురంలో షాహీనా డయాలసిస్ పింఛన్, తాడంకి సంజీవరావుకు వృద్ధాప్య పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అవ్వ తాతలు, వికలాంగులు, వితంతువులు, డయాలసిస్, దీర్ఘకాలిక రోగులు పింఛన్ల కోసం నిరీక్షించే పరిస్థితులు లేకుండా నెలలో మొదటి తారీకున ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## మహా నగరంగా మచిలీపట్నం

అందించే విధంగా కూటమి ప్రభుత్వం నిత్యం చర్యలు తీసుకుంటుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పరిపాలన కాలంలో రూ.75తో పింఛన్ల విధానం ప్రారంభించగా తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రూ.200 లకే పరిమితం చేశాయన్నారు. అయితే 2014 - 2019 హయాంలోని టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.2 వేలు పెంచి వారి జీవితాల్లో సంతోషాలను నింపారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుతం సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా పింఛన్లను మళ్లీ పెంపు చేసి ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి మొత్తం రూ.7 వేలు జూలై 1న పింఛన్లు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. నెలలో మొదటి తారీఖు సెలవైతే ముందు రోజే పింఛన్లు పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ రోజు 28వ డివిజన్లో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని, వారిలో అమృతపురంలో షాహీన డయాలసిస్ పేషెంట్ కి కొత్తగా పింఛను మంజూరు చేసి అందించడం జరిగిందని, పింఛన్ అందుకున్న ఆమె కళ్ళలోని ఆనందం వెలకట్టలేనిదన్నారు. ఉదయాన్నే పింఛన్లు అందించడంలో సచివాలయం ఉద్యోగులు, కూటమి నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు.రాబోయే కాలంలో మేనిఫెస్టోలో తెలిపిన విధంగా సూపర్ సిక్స్ పథకాలు అన్నీ అమలు చేస్తామని, దీనిలో భాగంగా ఈ దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. రేపు మచిలీపట్నం నగరానికి ముఖ్యమంత్రి రాక: స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా రేపు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచిలీపట్నం నగరంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొంటారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం మున్సిపాలిటీ ఎంతో పురాతనమైనదని, భారతదేశంలో బ్రిటిష్ వారి కాలంలో రెండవ మున్సిపాలిటీగా 1864లో ఆవిర్భవించిందని ఆయన గుర్తు చేశారు. కాలక్రమంలో మచిలీపట్నం పట్టణం నిర్లక్ష్యానికి గురైందని, రైల్వే, పోర్టు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. తర్వాత వచ్చిన టిడిపి ప్రభుత్వ హయాంలో బందరు పట్టణం అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. త్వరలో నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచటం, పారిశుద్ధ్య నిర్వహణ, బీపీసీఎల్ రిఫైనరీ ప్రాజెక్ట్ ఏర్పాటు, పోర్టు నిర్మాణం వేగవంతం చేసి బందరు పట్టణాన్ని మహానగరంగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, బందరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.అనంతరం ఆయన మార్గమధ్యంలో ఆగి చిరు టిఫిన్ సెంటర్ వ్యాపారి ఉడుము లక్ష్మీకాంతమ్మ వద్ద అల్పాహారం తీసుకుని ఆమె బాగోగులను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, 28వ డివిజన్ ఇంచార్జ్ ఆరిఫ్, స్థానిక నాయకులు ఖదీర్, ఇలియాజ్, మాదివాడ రాము సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## తెల్లవారుజామునే తలుపు తట్టి నేరుగా ఇళ్లకే పింఛన్



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నేరవేర్చుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతినెలా ఠంచనుగా 1వ తేదీన తెల్లవారుజామునే తలుపు తట్టి పేదల ఇళ్లకే నేరుగా పింఛన్ల సొమ్ము అందజేస్తున్నారు. జి.కొండూరు మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం లబ్ధిదారులకు ఫించన్ల సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పేదల పడుతున్న అవస్థలను గుర్తించిన సీఎం చంద్రబాబు పింఛన్ల సొమ్మును పెంచి మరీ పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. జి.కొండూ రు మండల వ్యాప్తంగా 8,661 మంది లబ్ధిదారులకు రూ.3,67,77,500లు పింఛన్ల సొమ్మును నేడు అందజేస్తున్నట్లు వెల్లడించారు. పింఛన్ లబ్ధిదారు లతో మాట్లాడి వారికి సొమ్మును అందజేసి, భరోసా కల్పించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు స్థానిక సమస్యలపై వివరించగా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతా క్రమంలో తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొన్ని సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశా రు. అనంతరం అనారోగ్య బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కి గ్రామంలో స్థానిక నాయకుల నుంచి ఘనస్వాగతం లభించింది. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణానికి తొలి అడుగు



(మొదటిపేజీ తరువాయి)

ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ బాలశౌరి పాల్గొని, మాట్లాడారు. మచిలీపట్నం రైల్వే లైన్ అంశం గత ఎన్నికల్లో తాను హామీ ఇచ్చానని, దాన్ని నెరవేర్చేందుకు అన్ని ప్రయత్నాలు చేసి నేడు తొలి అడుగుపడిందని ఎంపీ పేర్కొన్నారు. రైల్వే లైన్ కోసం త్వరలో సర్వే, డీపీఆర్ అధికారులు తయారు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు కోసం ఉద్యమాలు జరిగినట్లే, మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయి. అయితే ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ వాటిని అధిగమించి నేను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలోనే బందర్ పోర్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే ఇటీవలి ఎన్నికల ముందు నా మ్యానిఫెస్టోలో నేను మొట్టమొదటిగా చెప్పిన ప్రాజెక్టు, అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం కోసం. దీన్ని ఎట్టిపరిస్థితుల్లో పూర్తి చేయాలని ఉద్దేశంతో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని పలుమార్లు కలవడం ఈ ప్రాజెక్టు గురించి చెప్పి ఒప్పించడం జరిగింది. మచిలీపట్నం నుంచి రేపల్లె వరకు రైల్వే లైన్ నిర్మించాలని తొలుత ఆలోచన చేయడం జరిగింది. కానీ రేపల్లె నుంచి తెనాలికి రైళ్లు వెళ్లాలి అంటే వెనక్కి వెళ్లినట్లు అవుతుంది. అందుకని మచిలీపట్నం నుంచి చల్లపల్లి, భట్టిప్రోలు, నిడుబ్రోలు, బాపట్ల వరకు ఈ రైల్వే లైన్ పొడిగించాలని రైల్వే మంత్రిని కోరడం జరిగింది. దీని వల్ల దూరం తగ్గడంతోపాటు, సమయం కూడా కలిసి వస్తుందని, ఖర్చు ఆదా అవుతుందని రైల్వే అధికారులకు తెలియజేయడంతో వారు కూడా ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నారు.ఇప్పటికే నర్సాపురం నుంచి మచిలీపట్నం వరకు ఒక రైల్వే లైన్ నిర్మాణానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఇక మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు మరో నూతన రైల్వే లైన్ వస్తే.ఇదంతా కలిపి కోస్టల్ రైల్వే లైన్ అవుతుంది అంటే సముద్ర తీరంలో రైల్వే లైన్ ఏర్పాటు చేసినట్లు అవుతుంది. ఈ లైన్ ప్రయాణికుల కోసం మాత్రమే కాకుండా సరకు రవాణాకు కూడా ఎంతగానో ఉపయోగపడుంది.మీ అందరికీ తెలుసు.. హౌరా టు చెన్నై రైల్వే లైను చాలా ఫేమస్ ట్రంక్ లైన్ ఈ లైన్‌కు అనుసంధానం చేస్తూ.. మచిలీపట్నం నుంచి బాపట్ల నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. భారతదేశంలోనే అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో విజయవాడ స్టేషన్ ఒకటి. అనేక గూడ్స్ రైళ్లు, ఇతర ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆ మార్గం నుంచి వెళ్లడంతో ఇంకా రద్దీగా మారుతోంది. ఈ నేపథ్యంలో మచిలీపట్నం నుంచి బాపట్ల వరకు నూతన రైల్వేమార్గం కనుక ఏర్పాటైతే విజయవాడ జంక్షన్ మీద ట్రాఫిక్ భారం తగ్గుతుంది. మచిలీపట్నం నుంచి తిరుపతి, చెన్నై నగరాలకు వెళ్లే ప్రయాణికులకు 70-80 కిలోమీటర్లు దూరం తగ్గడంతోపాటు, చాలా సమయం కూడా ఆదా అవుతుంది.ఈ రైలు మార్గం ఏర్పాటులో ఎంతగానో సహకరిస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి ఈ సందర్భంగా నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏదైనా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలంటే ముందుగా సర్వే చేయాలి, డీపీఆర్ రూపొందించాలి. మచిలీపట్నం - బాపట్ల రైల్వే లైన్‌కి సంబంధించి ఈ రెండు పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. త్వరలో ఈ పనులు ప్రారంభమై.. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మీ పార్లమెంట్ సభ్యుడినా వంతు తప్పకుండా కృషి చేస్తానని కృష్ణా జిల్లా ప్రజానీకానికి మరోమారు విన్న వించుకుంటున్నాను. అన్నారు ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేనా పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ. మదివాడ రాము, తలుపుల కృష్ణ, జానసేనా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ మచిలీపట్నం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ గ్లోరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ వెలువరించారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలతో పాటు సహాయకుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ లో వివరించారు. మొత్తం తొమ్మిది పోస్టులు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. బందరు మండలంలో చిన కానూరు( బీసీ బి )చంపచెరువు( ఓ సి జనరల్ )లో మినీ అంగన్వాడీ పోస్టులు క్యాంప్ బెల్ పేట(2) (ఎస్ టీ )లో సహాయకురాలి పోస్టు పల్లెపాలెం (బిసి ఎ )ఎస్ ఎస్ పురం (ఎస్ సి )పెదయాదర(ఓసి) చిరువెళ్లపాలెం (బీసీ డి) రుస్తుంబాధ(ఓసిజనరల్ )అంగన్వాడీ కేంద్రాలలో సహాయకురాలు పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అలాగే గూడూరు(5)లో హెల్పర్ పోస్టు(ఓ సి )ఖాళీగా ఉంది.వివాహితులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఈనెల 10వ తేదీన సాయంత్రం ఐదు గంటలలోపు బందరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి.పదవ తరగతి పాస్ అయిన వారు దరఖాస్తు చేసుకోవాలి. ఈ సంవత్సరం జూలై నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలి.అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు లేటెస్ట్ కుల ధ్రువీకరణ పత్రాలు జత చేయాలన్నారు.

# డ్రెయిన్ల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి



(మొదటిపేజీ తరువాయి)

మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర.. విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో రైల్వేతో ముడిపడిన ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ఎస్టేట్ సెక్షన్ల అంశాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. కమిషనర్ ధ్యానచంద్ర పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివిధ అంశాలను వివరించారు. డ్రెయిన్లలో పూడికతీత, పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు మ్యాన్‌హోళ్ల వద్ద తేలియాడే చెత్తాచెదారం తొలగింపు, సుందరీకరణ, సీసీ అప్రోచ్, ఆర్‌వోబీ/ఆర్‌యూబీల మంజూరు, నిర్మాణం, ఆక్రమణలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. వర్షాల సమయంలో నీరు సజావుగా పారేందుకు వీలుగా డ్రెయిన్లలో పూడికను యుద్ధప్రాతిపదికన తీసేందుకు రైల్వేతో పాటు వివిధ శాఖల సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రైల్వే వంతెనల వెంట్స్ వద్ద ఉన్న అడ్డంకుల తొలగింపు, సీవరేజ్ పైపుల నిర్వహణపైనా చర్చించారు. విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, రైల్వే అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాల్సి ఉందని ఎంపీ శివనాథ్ అన్నారు. అదే విధంగా రైల్వేతో సమన్వయం అవసరమైన పనుల్లో పురోగతిపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. డీసిల్టింగ్, శానిటేషన్ తదితర పనులకు సంబంధించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) రూపొందించి, దానిప్రకారం పనులను త్వరితగతిన చేపట్టనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.

ఈ సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు ప్రధాన డ్రెయిన్లపై దృష్టిసారించామని, విజయవాడ అర్బన్ పరిధిలో రైల్వే, వీఎంసీ, ఆర్ అండ్ బీ, ఏపీసీపీడీసీఎల్, రెవెన్యూ అధికారులతో ఈ నెల 3, 4 తేదీల్లో, రూరల్ పరిధిలో ఈ నెల 7, 8 తేదీల్లో ఉమ్మడి తనిఖీలు నిర్వహించి, డ్రెయిన్ల స్థితిగతులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రతినెలా సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాయనపాడు, కొండపల్లి, ఈలప్రోలు తదితర ప్రాంతాలకు సంబంధించి ఆర్‌వోబీల ప్రతిపాదనలను సమావేశం ముందుంచినట్లు తెలిపారు. సమస్యల సత్వర పరిష్కారంపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. సమావేశంలో నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వీఎంసీ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ ఉద్యోగులకు... ఎలక్ట్రానిక్ గృహోపకరణాల వితరణ










**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ సంస్థ పురోభివృద్ధికి మూల స్తంభాలైన ఉద్యోగులకు ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తిన సందర్భాలలో సంస్థ యాజమాన్యం వారిని తమ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తోందని ఫైనాన్స్ దక్షిణ ప్రాంతీయ విభాగం జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాలలో సంభవించిన వరద విపత్తులో గృహోపకరణాలను కోల్పోయిన 70 మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికి 60 వేల రూపాయలు విలువ కలిగి, మొత్తం 42 లక్షల రూపాయల విలువైన వస్తువులను పటమట లోని త్యాగరాజన్ భవన్ మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఉద్యోగుల తమ ప్రధాన బాధ్యత అని వివరించారు. వరద వల్ల తమ సంస్థ ఉద్యోగులు తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కోవడం తమ సంస్థ యాజమాన్యాన్ని చాలా బాధించిందన్నారు. ఇటువంటి సందర్భాలలో ఆర్థిక సహాయం కంటే గృహోపకరణాలు ఇవ్వడమే సముచితమని యాజమాన్యం భావించిందని పేర్కొన్నారు. రిఫ్రిజిరేటర్, టీవీ, గ్యాస్ పొయ్యి, రైస్ కుక్కర్, కుర్చీలు, మిక్సీ, గ్రైండర్ వంటి నిత్య వినియోగ వస్తువులను సంస్థ యాజమాన్యం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం ఉద్యోగుల పట్ల సంస్థకు ఉన్న గౌరవాన్ని, నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. తమ ఉద్యోగులు కూడా నిరంతరం సంస్థ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. ఇతర సంస్థల వలే కాకుండా శ్రీరామ్ సంస్థ దేశవ్యాప్తంగా ఉన్న తమ శాఖలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి పట్ల ఇదే రకమైన అభిప్రాయాలను కలిగి ఉందన్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ కుటుంబంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఉద్యోగికి ఆర్థిక భరోసా కల్పించేందుకు సంస్థ యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు సంస్థ యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలను విరాళం ఇచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎం. వెంకటేశ్వరరావు, రాష్ట్రస్థాయి ఉన్నతోద్యోగులు నాగేంద్ర, మొగిలేశ్వరరావు, కె.వి.ఆర్.కె. ప్రసాద్, ఫణి కుమార్ తదితరులతో సహా పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సుందర్‌బన్స్ ఫారెస్ట్ హనీతో తయారు చేసిన 100% శుద్ధ తేనె - సఫోలా హనీ




**విజయవాడ, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** నటుడు పంకజ్ త్రిపాఠితో సఫోలా హాని తన తాజా టీవీసీ ని ఆవిష్కరించింది. శుద్ధ తేనెను సేకరించడంలో ఎదురయ్యే సవాళ్లను సవివరంగా, అందంగా ప్రదర్శిస్తుంది. అయితే, సుందర్‌బన్స్ ఫారెస్ట్ హనీతో తయారు చేసిన సఫోలా హనీ కారణంగా ఈ అద్భుతమైన నిధి మన సమీపంలోని దుకాణాల్లోనే మనకు సులభంగా అందుబాటులోకి వచ్చింది. ముల్లెన్ లింటాస్ ద్వారా రూపొందించబడిన ఈ టీవీసీ, ఒక కిరాణా దుకాణంలోకి వచ్చిన ఒక మహిళతో ప్రారంభమవుతుంది. ఆమె దుకాణదారుడు పంకజ్ త్రిపాఠిని శుద్ధ తేనె కోసం అడుగుతుంది. పంకజ్, తన కళ్లలోని ఐకానిక్ మెరుపుతో, ఆమెకు సఫోలా హనీ జార్‌ని అందజేసి, "షుకర్ హై సఫోలా హనీ హై మేడమ్, వర్నా" అని అంటాడు. ఆ క్షణంలోనే ఆ దుకాణం ఒక పచ్చని అడవిగా మారుతుంది. తీగలు గోడలపైకి ఎక్కుతాయి, కొమ్మలు మొలకెత్తుతాయి, పంకజ్ స్వచ్ఛమైన తేనెను పొందే సాహసం గురించి వివరిస్తారు. సుందర్బన్స్ వంటి దట్టమైన అడవుల్లోకి వెళ్లడం, గంగా నదిని దాటడం, చుట్టూ సందడి చేసే తేనెటీగలను తప్పించుకోవడం కనిపిస్తాయి. ఆ మహిళ ఆశ్చర్యంగా చూస్తుండగా, దృశ్యం పచ్చని సుందర్‌బన్స్‌లో ఉన్న ఒక తేనెటీగలోకి మారుతుంది, ఇక్కడ బంగారు తేనె నెమ్మదిగా ఒక కూజాలోకి కారుతుంది. " మీకు కావాల్సింది కేవలం శుద్ధమైన తేనె... సఫోలా హనీ" అని ముగించి, మంత్రముగ్ధులను చేసే సుందర్బన్స్ నుండి తన దుకాణంలోని వాస్తవికత వైపుకు ఆమెను వెనక్కి రప్పించాడు. చిరునవ్వుతో, అతను ఆమెకు సఫోలా హనీ జార్‌ని అందజేస్తాడు. ఈ సందర్భంగా మారికో లిమిటెడ్ ఇండియా, ఫుడ్స్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వైభవ్ భంచావత్ మాట్లాడుతూ, "సఫోలా హనీ ఎల్లప్పుడూ స్వచ్ఛత, నాణ్యతకు పర్యాయపదంగా ఉంటుంది. సుందర్‌బన్స్, ఇతర సహజ వృక్షజాలం నుండి సేకరించిన తేనెతో తయారు చేయబడిన 100% శుద్ధ తేనెను మా వినియోగ దారులకు అందించడానికి మేం కట్టుబడి ఉన్నామని-ఈ ప్రచారం మా వినియోగదారులతో కనెక్ట్ అవుతుందని, శుద్ధ హనీ – సఫోలా హనీపై వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందని, దీన్ని వారి ఇష్టపడే ఎంపికగా చేస్తుందని మేం నమ్ముతున్నాం" అని అన్నారు. ఈ ప్రచారంలో తన అనుభూతి గురించి సఫోలా హనీ బ్రాండ్ అంబాసిడర్ పంకజ్ త్రిపాఠి ఇలా అన్నారు: "నా వ్యక్తిత్వం వలె స్వచ్ఛత, నాణ్యతను ప్రతిబింబించే బ్రాండ్ అయిన సఫోలా హనీ యాక్టివ్‌తో అనుబంధా నికి నేను సంతోషిస్తున్నారు.

# ఘనంగా నారాయణ స్కూల్ ఇ-చాంప్స్‌లో దసరా వేడుకలు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** పటమట హైస్కూల్ రోడ్ నారాయణ స్కూల్ ఇ-చాంప్స్‌లో దసరా వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో 1 నుండి 5వ తరగతి విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏజీఎం మురళీ కిషోర్ మాట్లాడారు. స్కూల్ లో విద్యార్థులు అమ్మవారి అలంకారంలో అందరిని అలరించారు. దుర్గాదేవి ప్రతిమను స్కూల్ లో ప్రతిష్టించడమే కాకుండా దసరా విశిష్టతను విద్యార్థులందరికి తెలియజేశారు. మన సంస్కృతి సాంప్రదాలకు ప్రతీకలైన తెలుగు పండుగల విశిష్టతను విద్యార్థి దశ నుంచి తెలుసుకోవడం మనకు ముఖ్యమం అన్నారు. ఈ వేడుకలలో ప్రత్యేకంగా విద్యార్థులకు అమ్మవారి అలంకారాల్లో విద్యార్థులు అభినయించేలా చేసిన స్కూల్ ఉపాధ్యాయినులు, వారికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఏజీఎం అభినందించారు. ఈ వేడుకలలో కోఆర్డినేటర్ జహూర్ ఫాతిమా ఖాన్, క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ ఇ-కిడ్జ్ లో దసరా వేడుకలు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇ-కిడ్జ్ పటమట హైస్కూల్ రోడ్ నారాయణ స్కూల్‌లో దసరా వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమాల్లో భాగంగా ఏజీఎం మురళి కిషోర్ మాట్లాడుతూ దసరా గురించి విద్యార్థులకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఏంతైనా ఉందన్నారు. దుర్గాదేవిగా చిన్నారుల ప్రత్యేక అలంకారంలో కనిపించడం ఇటు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులలో ఆనందం కలిగిస్తుందన్నారు. ఈ వేడుకలలో కార్డినేటర్ కనకదుర్గ, క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శామ్యూల్‌రాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 'సినిమా ఈజ్ కమింగ్ హోమ్' కాన్సెప్ట్‌ను ప్రారంభించిన సోనీ ఇండియా




**విజయవాడ మేజర్ న్యూస్ :** 'సినిమా ఈజ్ కమింగ్ హోమ్' నేపథ్యం పరిచయంతో హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో ఒక ముఖ్యమైన క్షణాన్ని సోనీ ఇండియా ప్రకటించింది. ఈ వినూత్న నేపథ్యం సోనీ యొక్క అత్యాధునిక సాంకేతికతను, మహోన్నతమైన సినిమా అనుభవంతో విలీనం చేయడం ద్వారా వినియోగదారులు ఇంట్లో సినిమాలను ఆస్వాదించే విధానాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. సుప్రసిద్ధ చిత్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రచారంతో, భారతీయులు ఇంట్లో సినిమాలను ఎలా చూస్తారో పునర్నిర్వచించటానికి ఈ భాగస్వామ్యం హామీ ఇస్తుంది. సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సినిమా ఈజ్ కమింగ్ హోమ్‌తో చిత్ర దర్శకుల దృష్టికి అత్యంత ప్రామాణికమైన రీతిలో జీవం పోస్తున్నామని అన్నారు. బ్రావియా ఉత్పత్తులు సినిమా ప్రేమికుల ఆత్మతో ప్రతిధ్వనించే లీనమయ్యే ధ్వనితో మిరుమిట్లు గొలిపే చిత్ర నాణ్యతను మిళితం చేస్తూ, అత్యుత్తమ సినిమా అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయని పేర్కొన్నారు.

## సామ్‌సంగ్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్' ప్రారంభం




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, సామ్‌సంగ్ సెప్టెంబర్ 26 నుండి తన అతిపెద్ద ఫెస్టివ్ సేల్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్‌ను ప్రారంభించింది. గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్స్, ల్యాప్‌టాప్‌లు, ఉపకరణాలు, ధరించగలిగిన వస్తువులు, స్మార్ట్ టీవీలు, డిజిటల్ ఉపకరణాలు, స్మార్ట్ మానిటర్లు వంటి వాటిపై అద్భుతమైన డీల్స్, క్యాష్‌బ్యాక్‌ను అందజేస్తోంది. మునుపెన్నడూ లేని ఈ ఆఫర్లు సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ షాప్ యాప్, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటాయి. ఈ ఫెస్టివ్ సేల్ ప్రధాన అంశం ఎక్కువ కొనండి ఎక్కువ ఆదా చేయండి. దీంట్లో కొనుగోలు దారులు రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు అదనంగా 5 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. ఎంపిక చేసిన స్మార్ట్‌ఫోన్లు, ధరించగలిగేవి, స్మార్ట్ టీవీలు, డిజిటల్ ఉపకరణాలపై మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుంది.

## బీసీ నేత వనమాలకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**కోడూరు, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం సోర్లగొంది గ్రామ సర్పంచ్ భర్త వైసిపి బిసి నాయకుడు వనమాల గాలి దేవుడు అనారోగ్యం కారణంగా మరణించడంతో వారి భౌతిక గాయాన్ని అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.



## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కృత్తివెన్ను అక్టోబర్ 1 మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెంలో ముందస్తుగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్, హెచ్ఎమ్ ఏసుపాదం బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరనోద్యమం, శాంతియుత మార్గంలో చేయడం వల్లే స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. అనంతరం విద్యావేత్త, సంఘసంస్కర్త,బ్రహ్మర్షి, మన కృష్ణా జిల్లా మచిలీపట్నం వాసి అయిన రఘుపతి వెంకటరత్నం నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, యేసు బాబు, జె.రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవ్వ తాతల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి సీఎం చంద్రబాబు



**కోడూరు, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మకమైన పథకాల లో ఒకటైన'ఎన్టీఆర్ సామాజిక పెన్షన్'ల పథకం ఒకటి అని గత ప్రభుత్వం లాగా పెంచుకుంటా పోక ఒక్కసారే వెయ్యి రూపాయలు పెంచి అవ్వ తాతల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు గారని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. 'ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల' పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోడూరు ఒకటో వార్డులో సంబంధిత అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు అప్పికట్ల రవీంద్రబాబు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, రేపల్లె ఇంద్ర కుమార్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలలకు సెలవులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వరుస సెలవులు ప్రారంభం కానుండటంతో నేటి నుండి 13 వ తేది వరకు ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. 2 వ తేది బుధవారం గాంధీ జయంతి పబ్లిక్ సెలవుదినం కాగా, అక్టోబర్ 3 వ తేది నుండి 13 వ తేది వరకు దసరా సెలవులను ప్రకటించడంతో పాఠశాల విద్యార్థుల ఆనందాలకు అవదులు లేకుండా పోయాయి.

# రైలు వస్తుందోచ్....





### త్వరలో మచిలీపట్నం - నర్సాపురం రైల్వే లైన్
### తీర ప్రాంతానికి మహర్దశ
### తీర గ్రామాలకు తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు
### 11 కోట్లతో మత్స్యకారులకు వేట సామాగ్రి
### రాయితీపై మూడు కోట్లు ఖరీదు చేసే బోట్లు కోటి 50లక్షలకే..
### తీర ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నా కూటమి ప్రభుత్వం



**కృత్తివెన్ను అక్టోబర్ 1 మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నర్సాపురం మధ్య త్వరలో నూతనంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. మంగళవారం కృత్తివెన్ను మండలం గరిశపూడి పంచాయతీ పరిధిలో ఓఎన్జిసి ఆధ్వర్యంలో మత్స్యకారులకు సుమారు రూ. 70 లక్షలతో ఐసు బాక్సులను ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ మచిలీపట్నం నర్సాపురం మధ్య రైల్వే లైన్ ఏర్పాటుకు మార్గం సుగమయిందని త్వరలోనే అ దిశగా సర్వే తదితర పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో తీరప్రాంతానికి మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. తీర ప్రాంతంలో నివసించే మత్స్యకారులకు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుమారు రూ. 11 కోట్లతో మత్స్యకారులకు కావలసిన సామాగ్రిని మంజూరు చేయటం జరుగుతుందన్నారు. మూడు కోట్ల ఖరీదు చేసే బోట్లను రాయితీపై కోటి యాభై లక్షలకు అందించడం జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో రెండు బోట్లకు అనుమతులు లభించాయని వివరించారు. తీర ప్రాంతంలో నీటి ఎద్దడి లేకుండా శుద్ధమైన నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏ ఉద్దేశ్యంతో ఎన్నుకున్నారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అడుగులు ముందుకు వెయిటం జరుగుతుందన్నారు. వందరోజుల పాలనలోనే పింఛన్లు పెంచడం, అన్నా క్యాంటీన్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు తదితర పథకాలను అందించడం జరిగిందని పేర్కొన్నారు.

వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడమే కాకుండా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవుని ప్రసాదంలో వాడే నెయ్యిని సైతం వైసిపి వదలడం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటూ అందరి మనోభావాలు గౌరవిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే అన్ని పంచా యతీలలో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని అందరూ అభినందిం చాల్సిందేనన్నారు. త్వరలో పరిపాలనలో సమూల మార్పులు తేవడంతో పాటు గ్రామాలను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై పరిపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గరిశపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ప్రభుత్వ ప్రతినెల ఇచ్చే పింఛన్లను అందించారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో మధుసూదన్ రావు, మత్స్య శాఖ అధికారులు స్థానిక సర్పంచ్ నాగిడి నాగార్జున, జనసేన నియోజకవర్గ కన్వీనర్ పంచకర్ల సురేష్, బిజెపి కన్వీనర్ పడవల కొండలరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుకు తులసీరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, జనసేన పార్టీ మండల కన్వీనర్ పాశం నాగమల్లేశ్వరరావు, బిజెపి పార్టీ మండల కన్వీనర్ ఏసురాజు, నాయకులు కూనసాని చిన్న, చంద్రమౌళి, బస్వాని బంగారు రాజు,జెల్లా దానయ్య, సూరగాని బ్రహ్మం,సానా రాంబాబ, దాసరి బాలఏసు, కొప్పర్తి రంగారావు, పాలపర్తి తాతాజీ,నాగిడి చెన్నకేశవరావు, తిరుమాని ఏడుకొండలు, చేకూరి వెంకట్రావు,నడకుదటి ఆంజనేయులు, ఎండపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహారావు, యాదిరెడ్డి కొండ, పిన్నెంటి గంగరాజు, రామాంజనేయులు, వలవల తాతాజీ, కాకార బాలశౌరి, ముత్యాల రాధాకృష్ణ, తిరుమాని ఏసు, పాలపర్తి ప్రకాష్,బొర్ర మురళి,కొల్లాటి బండియ్య బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ప్రపంచవృద్ధుల దినోత్సవ వేడుకలో సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకృష్ణయ్య
### వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవ వేడుకలు

# వృద్ధుల పట్ల సేవాభావంతో ఆనందం పంచండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చదువుతో కూడిన సంస్కారం పెద్దల పట్ల వినయ విధేయతలు అందిస్తుందని, అది నేటి తరం యువత తెలుసుకోవాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య అన్నారు. ప్రపంచవృద్ధుల దినోత్సవ వేడుకలు స్థానిక ఈడేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకృష్ణయ్య మాట్లాడుతూ పిల్లలకు బాల్య దశ నుండి పెద్దలను ఎలా గౌరవించాలి? మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టు బాట్లు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తెలియజేయాలని వారు పెద్దవారైన తర్వాత వారి తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవడం వల్ల భవిష్యత్తులో వృద్ధాశ్రమాలతో అవసరం లేకుండా పోతుందన్నారు. బాధ శరీరానికి కానీ మనసుకు కాదని వృద్ధాప్యంలో పిల్లలు తమకు దూరమయ్యారని బాధను దిగమింగి మానసిక క్షోభను దూరం చేసుకుంటే నూతన జీవనం గడపవచ్చు అన్నారు పిల్లలు తమ చదువు వల్ల సంపాదనపరులు అయినా సంస్కారం లేని చదువు, పెద్దలను గౌరవించలేని చదువు వ్యర్థం అన్నారు. మన శరీరానికి సుఖాన్ని కష్టాన్ని అలవాటు చేయాలని చిన్నప్పటినుండి పిల్లలు తమ బాధ్యత గుర్తు ఎరిగేలా తల్లిదండ్రులు పోషించాలన్నారు. తమ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వృద్ధాశ్రమాలకు సేవలు చేస్తున్న, వెలుగు ఫౌండేషన్, లాంటి స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా సేవను అందించడం.అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన రెవరెండ్ డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ మాట్లాడుతూ తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు. తాము ద్వేషింపబడినా, తిరస్కరింపబడినా తమ పిల్లలు బాగుండాలని కోరుకునే మంచి మనస్తత్వం ఉన్న మాతృమూర్తులు పితృదేవులు అభినందనీయులన్నారు. వృద్ధులు వ్యర్థం కాదని దేవుడు వీరికి చక్కని అవకాశాన్ని ఇచ్చాడని అన్నారు. పిల్లలకు భారమైన ఇలా వృద్ధాశ్రమాల్లో గడపవలసి వస్తోందని అంతమాత్రాన వీరు నిరాశా, నిస్పృహలకు గురికాకుండా ఉత్తేజ భరితంగా నూతన జీవితాన్ని గడపాలనిఅన్నారు. వయసు లెక్క అంకెలకు మాత్రమే పరిమితం అని హృదయం మనసు ఎప్పుడూ నిశ్చయమనంగానే ఉంచుకోవాలని తెలిపారు. చింత చిత్తాన్ని దహించి వేస్తుందని సంతోషం గా ఉంటూ మానసిక ఆనందం పొందాలని కిరణ్ పాల్



అన్నారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. అంతేగాక ఖాళీ సమయాల్లో కూడా వృద్ధాశ్రమాల్లో గడపడం వల్ల అనిర్వచనీయమైన ఆనందానుభూతుల్ని పొందుతానని అన్నారు. ఈడేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ కిరణ్ పాల్ స్టాండ్ ఫ్యాన్ సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ టీ పెద్దిరాజులు, న్యాయవాదులు అజ్మతున్నిసా, సి. ముసలయ్య, ప్రశాంతి, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కే వేణు కుమార్, రమాదేవి, సాహితీవేత్త ముదిగొండ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.మచిలీపట్నం నియోజకవర్గం మాచవరం రైస్ మిల్ దగ్గర మంగళవారం మధ్యాహ్నం రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై అవగాహన కలిగించేందుకు వారు సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో జిల్లావ్యాప్తంగా స్వచ్ఛ తాహి సేవ 2024పై కొన్ని రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 30 ఏళ్ల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు.అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యావరణ పరిరక్షణకు 2014 నుంచి దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం అమలులో భాగంగా మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల సరిహద్దు ప్రాంతంలో మొక్కలు నాటి సుందరీకరణ పనుల కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈ క్రమంలో రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటి ప్రకృతిని సంరక్షించాలని, ప్రతి ఒక్కరూ అన్ని గ్రామాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని మంత్రి కోరారు.మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ప్రజల ఆలోచన విధానంలో మార్పులు తీసుకొస్తోందని, గృహాలు, కార్యాలయాలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసుకుంటున్నారన్నారు. ప్రధానమంత్రి నిర్ణయాలకు అనుగుణంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా స్వచ్ఛభారత్ ను పొందగలమని ఆశించారు. జాతీయ రహదారి నుంచి పోర్టు అనుసంధానం రహదారి, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ హైవే అధికారులకు సూచించారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణం సమతుల్యత బాగున్నప్పుడు సకాలంలో వర్షాలు కురిసి మానవ మనుగడ సుసంపన్నంగా ఉంటుందని, ప్లాస్టిక్ వినియోగాన్ని స్వచ్ఛందంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పులు రావాలని కోరారు.అనంతరం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అవగాహనపై ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖ, వ్యర్థాల నుంచి కళాకృతుల తయారీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు, ప్రశంస పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ చీఫ్ఇంజినీర్ రాకేష్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యం, కూటమి నాయకులు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన లక్ష్య స్కూల్ విద్యార్థులు



**జిల్లాస్థాయికు ఒక్క లక్ష్య స్కూల్ నుండి**

**16 మంది విద్యార్థుల ఎంపిక**

**చదువుతోపాటు ఆటలో రాణిస్తున్న లక్ష్య స్కూల్ విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన లక్ష్య స్కూల్ యాజమాన్యం**

**కోదూరు, మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజుల నుండి అవనిగడ్డ నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ జిల్లా స్థాయికి ఎంపిక పోటీలు జరుగుతున్నాయి. కోడూరు లోని ప్రముఖ విద్యా సంస్థ అయినటువంటి లక్ష్య స్కూల్ విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో సత్తా చాటి జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు లక్ష్య స్కూల్ కరస్పాండెంట్ విస్సంశెట్టి శివ నాగరాజు తెలిపారు. మంగళవారం నాడు స్థానిక పాఠశాల వద్ద ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటల పోటీల్లో లక్ష్య స్కూల్ విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, అదల్టిక్స్ అయినటువంటి 100 మీటర్స్ లో లక్ష్య స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ నుండి 16మందివిద్యార్థులు, మరొకరు ఐదుగురు విద్యార్థులు స్టాండ్ బై ప్లేయర్స్ గా లక్ష్య స్కూల్ నుండి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 14 విభాగం ఖో ఖో లో కోలా లోకేష్, సిహెచ్ ప్రవీణ్ పాల్, కబడ్డీ విభాగంలో పి అయ్యప్ప, పి డానియల్, వాలీబాల్ విభాగంలో పి అయ్యప్ప, డేనియల్, జి సాయిరాం, కె లోకేష్, షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో కోలా లోకేష్ మొదటి స్థానాన్ని, కృష్ణ ఐదో స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు, అండర్ 14 బాలికల భాగంలో కబడ్డీ లో పి జ్యోత్స్న, ఖో ఖో లో జి రేష్మ, నందిని, అలేఖ్య ఎంపికైనట్లు, అండర్ 17 సీనియర్ విభాగంలో ఖోఖో లో గాదె అక్షయ, గాయత్రి,కబడ్డీలో జె కావ్య, బ్యాడ్మింటన్ విభాగంలో గాదె అక్షయ మొదటి స్థానాన్ని పొంది జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు ఆయన అన్నారు. జిల్లాస్థాయికు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ వి.శివనాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు శౌంఠి గంగాధర రావుతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# క్యూలైన్లో ఉన్న భక్తుల వద్దకే తాగునీటిని పంపిణీ చేయండి




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** తాగునీరు కోసం 25 ప్రాంతాలలో పాయింట్లు ఏర్పాటు చేసినప్పటికీ క్యూలైన్లో ఉన్న భక్తుల వద్దకే తాగునీటి పంపిణీ చేయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, సిబ్బందిని పెంచి రెండు పాయింట్లు మధ్యలో ఉన్న భక్తులకు తాగునీటి లోపం లేకుండా వారి వద్దకే పంపిణీ చేయాలని అలాగే అమ్మవారి భక్తులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో జరిగిన శాఖాధిపతుల సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రులలో వచ్చే అమ్మవారి భక్తులకు అవసరమయ్యే తాగునీటి సౌకర్యాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, క్లాక్ రూమ్స్ ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, తాగునీరు కోసం 25 ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన తాగునీటి సౌకర్యాలను కేవలం ఆ పాయింట్లలోనే కాకుండా క్యూ లైన్ లో ఉన్న భక్తులకు తాగునీటి సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా సిబ్బందిని పెంచి, క్యూ లైన్ లో ఉన్న ప్రతి ఒక్కరికి వారే భక్తుల వద్దకు వెళ్లి తాగునీటిని అందించే విధంగా, క్యూలైన్లో ఉన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకలగకుండా చూసుకోవాలని అధికారులని ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ, మరుగుదొడ్ల నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో ఏర్పాటు చేసిన 31 ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులతో అధికారులు పర్యవేక్షిస్తూ ఎక్కడ పారిశుధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారి భక్తుల కోసం విజయవాడ నగరపాలక సంస్థ వారు ఆరు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఉచిత క్లాక్ రూమ్స్, చెప్పుల స్టాండ్ ను రథం సెంటర్, వీఎంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా, సీతమ్మ వారి పాదాలు, కుమ్మరిపాలెం సెంటర్, పున్నమి ఘాట్, పద్మావతి ఘాట్ వద్ద ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని కమిషనర్ అన్నారు.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం ఉదయం అవనిగడ్డలోని మండలి బుద్ధప్రసాద్ స్వగృహంలో లంకమ్మ అమ్మవారి భక్తబృందం ప్రతినిధులు మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా దసర ఉత్సవాల గోడపత్రికలను ఆవిష్కరింపచేశారు. లంకమ్మ అమ్మవారి భక్తబృందంచే శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7 వ రోజు అయిన బుధవారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని చండీహోమం నిర్వహిస్తున్నట్లు, ఈ చండీహోమానికి దివిసీమ నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలన్నారు. అనంతరం భక్తులకు భారీ అన్నసమారాధన, 11న గౌరీశంకర్ ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి లలిత సహస్ర నామ కుంకుమ అర్చన, పూజ అనంతరం హారతులు, నీరాజన మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం జరుగుతుందని చెప్పారు.

## నూరు శాతం పెంక్షన్ పంపిణీ చేసిన పద్మావతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 2 గంటల వ్యవధిలో పెంక్షన్‌లు నూటికి నూరు శాతం పంపిణీ చేసి మొదటి స్థానంలో పద్మావతి నిలిచింది. మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది పెంక్షన్ పంపిణీలో భాగంగా పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 6 డి పద్మావతి 70 పెంక్షన్‌లకు గానూ 70 పెంక్షన్‌లను ఉదయం 5.30 నిమిషాలకు ప్రారంభించి 2 గంటల వ్యవధిలో 7.30 నిమిషాలకు తమకు కేటాయించిన 70 మంది ఫెంక్షన్ దారులకు పంపిణీ చేసి నియోజకవర్గంలోనే ప్రధమ మొదటి స్థానంలో నిలవడంతో పద్మావతికి పలువురు అభినందనలు తెలిపారు.



## దావు ప్రమీలకు నివాళులర్పించిన వైసీపీ నేతలు

**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దావు చిన్నబాబు మాతృమూర్తి దావు ప్రమీల మృతి చెందారు. ఆమె యొక్క భౌతికకాయానికి కోడూరు మండల వైఎస్ఆర్సిపి నేతలు నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపీటీసీ సభ్యులు బడే హేమగంగాధర్ రావు, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్, దావు శివకృష్ణ తదితరులు ప్రమీలకు నివాళులర్పించారు.

## నివాళులర్పించిన కోడూరు మండల కూటమినేతలు



**కోడూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు దావు చిన్న బాబు మాతృమూర్తి దావు ప్రమీల అనారోగ్యంతో మరణించగా మంగళవారం కో డూరు మండల కూటమి నేతలు చిన్న బాబు ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పమర్శించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండె శ్రీనివాసరావు, ముద్ది నేని చంద్రరావు, పిల్లి మల్లికార్జున రావు, అప్పికట్ల రవీంద్రబాబు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, పెద్ది వసంతరావు, దావు మల్లీ, బండే వెంకటేశ్వరరావు తదితరులు ప్రమీల మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గూడవల్లి యువతీమణికి ఘననివాళులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన గూడవల్లి యువతీమణి ప్రథమ వర్ధంతి మంగళవారం వారి నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గుంటుపల్లిలోని వారి నివాసానికి విచ్చేసి, ఆమె చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట అక్టోబర్ 1 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం 1 వ వార్డు యానాదుల కాలనీలో, జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా అర్హులైన వారందరికీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సామినేని మనోహార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలసిన మైలవరం ఏసీపీ ప్రసాదరావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్, మైలవరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై.ప్రసాద రావు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూవిధి నిర్వహణలోఅంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఏసీపీ కి సూచించారు.

# ఉచిత ఇసుక క్వారీలను తెరిపించాలని భవన నిర్మాణ కార్మికుల ధర్నా




**కంచికచర్ల అక్టోబర్ 1 మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక క్వారీలను ప్రభుత్వం తక్షణమే తెరిపించాలని భవన నిర్మాణ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళ వారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఐఎఫ్టియు, భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక మాఫియా,అవకతవకల వలన భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుకను అందిస్తామన్నారు. వంద రోజులు దాటినప్పటికిని ఆచరించలేదని దుయ్యబట్టారు. ఈ మధ్యకాలంలో సంభవించిన తుఫాను,వరదల కారణంగా భవన నిర్మాణ కార్మికులకు సరైన పనులు లేకుండా పోయాయన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు 15000 అందజేయాలని డిమాండ్ చేశా రు. ముందుగా భవన నిర్మాణ కార్మికులు జాతీయ రహదారి పై ప్రధాన రహదారులలో నినాదాలు చేసు కుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహ సీల్దార్ కార్యాలయం ఎదుట ఉచిత ఇసుక క్వారీలను తక్షణమే తెరిపించాలని, భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని నినాదాలు చేస్తూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మికుల యూనియన్ అధ్యక్షులు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జి హరికృష్ణ రెడ్డి, బీసీ డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు జీనేపల్లి స్వామి, మద్రిపూడి పూర్ణచంద్రరావు, కంచికచర్ల మండల బీసీ డబ్ల్యూ అధ్యక్ష కార్యదర్శులు ఎల్.ఆంజనేయులు, కంభంపాటి శ్రీను,ఉపాధ్యక్షులు బండారు శీను, బడేటి దాసు,కంభంపాటి మాధవ, బీసీ డబ్ల్యూ పరిటాల అధ్యక్ష కార్యదర్శులు పులి స్వాతి, పులి శీను,బీసీ డబ్ల్యూ కీసర, గండేపల్లి, పెండ్యాల,వేములపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు పల్లె రాయప్ప, కాకుమాను రామారావు,కోయ నాగభూపతి, పసుపులేటి రాజేష్, వనమాల లోకేష్, మీసాల ఆంజనేయులు, బాజీ కంచికచర్ల జంగాల కాలనీ ఐఎఫ్టియు నాయకులు విజయలక్ష్మి,కవిత, పుల్లారావు,శీను, సయ్యద్ గాలిషా, గోపి, కంభంపాటి శీను, నరసింహారావు, భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# మమ్మల్ని పట్టించుకోండి మహా ప్రభు

### కంచికచర్ల జంగాల కాలనీవాసులు ఆందోళన
### ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**కంచికచర్ల అక్టోబర్ 1 మేజర్ న్యూస్ :** స్థానిక జంగాల కాలనీ వాసులు వరద ముంపునకు గురై ఇప్పటికీ బురదలోనే జీవనం సాగిస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందక జంగాల కాలని ప్రజలు మగ్గిపోతున్నారు.మా సమస్యలు పరిష్కరించండి మహాప్రభు అని అధికారులు దృష్టికి తీసుకెళ్లిన మా గురించి పట్టించుకునే వారు లేరు మాకు ఒక కేజీ బియ్యం ఇచ్చిన వారు లేరు అంటూ ఆందోళనకు దిగారు. మంగళవారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో జంగాల కాలనీ వాసులు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు.మేమందరం నిత్యం పనిచేసుకుంటేనే తప్ప కడుపు నిండే పరిస్థితి లేదు.చిన్న చిన్న వ్యాపారాలకు మేము పెట్టుకున్న పెట్టుబడులతో తెచ్చుకున్న సామాన్లు అన్ని వరదలో తడిసిపోయి, మరికొన్ని వరద నీటిలో కొట్టుకుపోయాయి. వ్యాపారం చేసుకోవడానికి సామాన్లు లేవు ఒండుకోవ టానికి గుడిసెలో అవకాశం లేదు పని లేక వండుకునే వీలు లేని పరిస్థితుల్లో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని విలపించారు. మాకు ప్రభుత్వం నుంచి అందే సహాయం సరుకులు,ఆర్థిక సహాయాలు రాసిన వారు లేరు, మాకు చెప్పిన వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా సమస్యలను పట్టించుకుని ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుని ఆర్థికంగా నిలబడేందుకు నిత్యావసర సరుకులు కూడా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని, అధికారుల్ని ఐఎఫ్టియు ద్వారా డిమాండ్ చేస్తూ, ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తాసిల్దార్ కి వినతి పత్రంఅందజేశారు.ఎమ్మార్వో జాహ్నవి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్నీ కూడా మీకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జి హరికృష్ణ రెడ్డి స్థానిక ఐఎఫ్టియు యూనియన్ గౌరవాధ్యక్షులు విజయలక్ష్మి, అధ్యక్షులు కవిత, కార్యదర్శి మదర్, జంగాల కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చర్చ్ ఆఫ్ క్రెస్ట్, డూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ



**నందిగామ, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుండే ఎదుటివారికి సహాయపడే మనస్తత్వం కలిగి ఉండాలని డూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి మణిఆనంద్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడిపల్లి దేవ సహాయం అన్నారు మంగళవారం వరద బాధితుల సహాయార్థం గోల్డెన్ బర్డ్ డోలాస్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల చేత వరద బాధితులకు దాదాపు 200 మంది కుటుంబాలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు చిన్నారుల చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి మాట్లాడుతూ ఇటీవల తుఫాను బీభత్సం వలన పేద ప్రజలు ఎంతోమంది అధిక వరదల వల్ల కుటుంబ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఈ నేపథ్యంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలనే తలంపుతో తమ ట్రస్టు ద్వారా చర్చ్ ఆఫ్ క్రీస్తు నందిగామ సంయుక్త ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం చేయడం జరిగిందని విద్యార్థుల చేత సహాయం చేయించడం వల్ల భవిష్యత్తులో వారు కూడా దానగుణం అలవర్చుకొని ఎదుటివారికి సాయపడే విధంగా వారి యొక్క ఆలోచన విధానాన్ని అవలంబించు కుంటారని కనుకనే నేడు చిన్నారుల చేత పంపిణీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాలలో వరద బాధితులకు ట్రస్టు ద్వారా సహాయం చేయడం జరిగిందని రానున్న రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా మరి కొంతమందికి వరద బాధితులకు సహాయం చేయటానికి రూపకల్పనలు చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పగిడిపల్లి మణి ఆనంద్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడిపల్లి దేవ సహాయం, పగిడిపల్లి నాని రత్న వినోద్, జ్ఞాన వర కుమార్, పోపూరి మృత్యుంజ రావు దామ శిలామణి పాల్గొన్నారు.



### వాలంటీర్లను విధులలోనికి తీసుకుని

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎన్.డి.ఎ కూటమి వాలంటీర్లకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ వాలంటీర్లు కలెక్టరేట్లో సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. వాలంటీర్లను విధులలోనికి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వినతి పత్రంలో కోరారు. వాలంటీర్లకు 10 వేల రూపాయలు గౌరవ వేతనంగా ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని గడిచిన 4 నెలల నుండి గౌరవ వేతనం ఇవ్వడం లేదని, వాలంటీర్లకు గౌరవవేతనం వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్లకు దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

# పేదలకు ఆసరాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు



**నందిగామ, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని మంగళవారం పండుగలా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణంలోని 15,16 వార్డు సచివాలయాల పరిధిలో పర్యటించి,

**ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు**

**ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. ఒకటో తేదీ తెల్లవారి ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు అన్నారు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# నేడు మచిలీపట్నంలో సీఎం పర్యటన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి మచిలీపట్నంలో పర్యటిస్తున్న దృష్ట్యా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 2 వ తేదీన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు మచిలీపట్నం నగరానికి వస్తున్నారన్నారు. తొలుత ముఖ్యమంత్రి నగరంలోని నేషనల్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకుంటారన్నారు. అక్కడి నుండి కళాశాల బయట స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా చెత్తాచెదారాలను తొలగించడం జరుగుతుందన్నారు. తదుపరి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి, నగరంలో మూడు స్తంభాల సెంటరు కోనేరు సెంటర్ మీదుగా టిటిడి కళ్యాణ మండపం చేరుకుంటారన్నారు. కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సఫాయి కర్మ చారి పారిశుద్ధ కార్మికులతో కాసేపు ముఖాముఖి మాట్లాడిన తర్వాత వారికి దుస్తులు, రక్షణ పరికరాలు ముఖ్యమంత్రి అందజేస్తారన్నారు. పారిశుధ్యానికి ఉపయోగించే చేతి తొడుగులు వంటి పనిముట్లన్నీ సిద్ధంగాఉండాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద డ్రోన్ ఏర్పాటు చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద మంటలు పొగ లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి ఒక్క ప్రదేశం వద్ద ఒక అధికారిని బాధ్యులుగా నియమించాలన్నారు. పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో సంప్రదించి ముఖ్యమంత్రిని కలిసే ప్రముఖుల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ ప్రొఫైల్‌ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

టీటీడీ కళ్యాణ మండపం వద్ద వేదిక సీటింగు ఏర్పాట్లు ఏలాంటి లోటు పాటు లేకుం డా పక్కాగా చేయాలన్నారు. అన్ని ప్రదేశాల్లోనూ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వేదిక వద్ద ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిపిఓ అరుణ, ఆర్ అండ్ బి అధికారి లోకేష్, మచిలీపట్నం పెడన ఉయ్యూరు, గుడివాడ, మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాసు, అగ్నిమాపక అధికారి నరసింహారావు ప్రజారోగ్య ఈ ఈ రాంప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పేదల బ్రతుకులలో సంతోషం నింపింది కూటమి ప్రభుత్వమే



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదల బ్రతుకులలో సంతోషం నింపుతుందని అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఉదయం అవనిగడ్డలోని 1 వ వార్డు సింహాద్రి కాలనీలో మండలి బుద్ధప్రసాద్ ఎన్‌టిఆర్ భరోసా ఫెంక్షన్ లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి ఫెంక్షన్ సొమ్ము పంపిణీ చేసి మాట్లాడారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాం గులకు, డయాలసిస్ పేషెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఫెంక్షన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తుందని మండలి చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యలవర్తి ఆది, పంచాయితీ వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, గాలం శ్రీను, కంచర్ల ఆనంద్; కర్రా సుధాకర్, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం ప్రధానం




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం ఉన్నప్పుడే ఉత్తమ భావి భారత పౌరులుగా రాణిస్తారని ఆరోగ్య భారతి కార్యకర్తలు జల్లూరి రమాకుమారి, కామేశ్వరిలు సూచించారు. చదివిన విద్యలన్నీ జ్ఞాపకం ఉంటాయని మండల పరిధిలోని అశ్వరావు పాలెం ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల పదార్థాలు తినాలని ఏ ఏ కాలంలో దొరికే ఫలాలను ఆయా కాలాల్లో తినాలని శరీరాన్ని దృఢంగా ఉంచుకోవాలని, దానికి నిత్యం ఆటలు వ్యాయామం మంచినీళ్లు తీసుకోవడం పరిశుభ్రత ప్రార్థన ఆవశ్యకత లను గురించి వివరించి మానసిక ఉల్లాసం కోసం పిల్లలతో ఆటలు ఆడించారు. చక్కని దినచర్యను అలవాటు చేసుకోవాలని వేకువసమయాన లేవటం, కాలకృత్యాలు తీర్చుకొనుట, వ్యాయామం యోగ లకు కొంచెం సమయం కేటాయించడం సరైన పౌష్టికాహారం తీసుకొనటం, నీటి ప్రాధాన్యత నిద్ర ప్రాధాన్యత లను గూర్చి వివరించారు. ప్రశ్నోత్తర పద్ధతిలో విద్యార్థుల నుండి అనేక విషయాలు రాబట్టి ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. పాఠశాలలో పెంచుతున్న మొక్కలు, చక్కని వాతావరణం, మంచి ఆటస్థలం, అంకితభావం తో పనిచేస్తున్న ఉపాధ్యాయ వర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేపల్లె రవి కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో వీరంకి వీరస్వామి



**నందిగామ, అక్టోబర్ 1, మేజర్ న్యూస్:** మండలంలోని కంచల గ్రామంలో పెన్షన్ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి తెలుగు దేశం పార్టీతో సాధ్యమని, చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను ప్రతి హామీని నెరవేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేకే వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు



**నందిగామ, అక్టోబర్ 1, మేజర్ న్యూస్:** సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా నందిగామ మండలం మాగల్లు గ్రామంలోని ఖాసీం- ఖాసిం వృద్ధాశ్రమం లోని మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో, బార్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రేష్మ పాల్గొని, సీనియర్ సిటిజన్స్ కు శుభాకాంక్షలు తెలిపి, సీనియర్ సిటిజన్ డే సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. వారి యొక్క నిర్వహణ సంరక్షణ గురించి పలు సూచనలు తెలియజేసి, వృద్ధుల ప్రొటెక్షన్ కొరకు 2007 చట్టాన్నిఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, ఆశ్రమం నిర్వాహకులు షేక్ కరిముల్లా, షేక్ ఆజాద్, కొమ్మినేని మౌళేశ్వరరావు, కోయ దివ్య, వేల్పుల ప్రభాకర్ రావు పలువురు న్యాయవాదులు, మండల న్యాయ సేవ అధికార సంస్థ వారు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా నూర్ భాషా సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా షేక్ బాబు నియమాకం



**జి కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా నూర్ భాషా, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగాజి కొండూరు గ్రామానికి చెందిన షేక్ బాబు నియమితులయ్యారు. మంగళవారం మైలవరంలో జరిగిన కార్యవర్గ ఎన్నిక జరిగింది. నూర్ భాషా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎస్కే కాజా రహంతుల్లా, కార్యదర్శి షేక్ ఖాసిం షరీఫ్ లు బాబును జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించినట్లువారుతెలిపారు. అలాగే జి కొండూరు మండల నూర్ భాషా సంక్షేమ సంఘంఅధ్యక్షులుగాషేక్కొండబాబును కూడా ఏకగ్రీవంగా నియమించారు. మీరంతా నూర్ భాషా, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషిచేయాలనివారుపేర్కొన్నారు. నీతి,నిజాయితీ అంకితభావం క్రమశిక్షణతో సంఘం సంక్షేమానికి పటిష్టకు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా షేక్ బాబు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రేపటినుండి గీతా మందిరంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గీతా మందిరంలో ఈనెల 3 నుండి 12 వరకు శ్రీ రాజ్య లక్ష్మి అమ్మవారికి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రతిరోజు విశేష అభిషేకాలు, అలంకారాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయినట్లు మందిరం కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారు గాయత్రీ దేవి, గజలక్ష్మి దేవి, గంగాదేవి, ధనలక్ష్మి దేవి, సరస్వతీదేవి, దుర్గాదేవి, రాజ్యలక్ష్మి దేవి అలంకారాలలో దర్శనం ఇవ్వను న్నారు. అలాగే ప్రతిరోజు ఉభయ దాతలచే అమ్మవారి దగ్గర కలశ ప్రతిష్ట చేసి అమ్మవారికి లలిత సహస్రనామ కుంకుమార్చనలు జరుగుతాయని కమిటీ సభ్యులు వివరించారు. ప్రతిరోజు భక్తులచే లక్ష్మీ సహస్రనామ స్తోత్ర పారాయణం జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేస్తారని వివరించారు.

# తారకరామానగర్ డ్రైనేజీ సమస్యకు త్వరలోనే ముగింపు

**డ్రైనేజీ సమస్యకు ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపుతారు**

**నిర్దిష్టమైన ప్రణాళికతో అభివృద్ధి చేయుటకు కృత నిశ్చయంతో ఉన్నారు**

**ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ**





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** రాణి తోట 17 డివిజన్ తారకరామానగర్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హామీ ఇచ్చారని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీలో భాగంగా తారకరామా నగర్ పర్యటించగా ప్రజలు మూకుమ్మడిగా డ్రైనేజీ సమస్యపై నిలదీశారన్నారు. గత వరదలకు ముందు స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలకు వరదలు ఆటంకం అయ్యాయని నిలదీసిన స్థానికులకు రమణ సమాధానం ఇచ్చారు. తారకరామనగర్ ప్రజల డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే గద్దె నిర్దిష్టమైన ప్రణాళికతో అభివృద్ధి చేయుటకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. సుమారు 45 లక్షల నిధులతో రిటైనింగ్ వాల్‌కు అనుకుని ఉన్న రోడ్డుకు అవుట్ఫాల్ డ్రెన్ ఏర్పాటు చేసి రామలింగేశ్వర నగర్‌లో ఉన్న సీవెజ్ ప్లాంట్‌కు తరలించే ప్రణాళికతో అభివృద్ధి చేయనున్నారని రమణ చెప్పాడు. వరదలు వచ్చిన ప్రతి సారి మోటార్లు పెట్టి నీళ్లు తోడించే చర్యలు మున్సిపాలిటీ అధికారులు తీసుకున్నప్పటికీ ప్రస్తుతం ఆ పనికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని రమణ చెప్పాడు. త్వరలోనే తారక రామానగర్ డ్రైనేజీ సమస్యకు ముగింపు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల వరదలకు గురైన కుటుంబాలను ఆదుకుంటూ ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయం కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అయితే సచివాలయ మ్యాపింగ్ లేని కుటుంబాలకు అద్దెలకు ఉంటున్న కుటుంబాలకు నిరాశ మిగిలిందని రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీరికి కూడా తగిన న్యాయం చేయడానికి ఆలోచన చేయాలని కోరుతున్నారు. రాణితోట తారక రామా నగర్‌లో లేని వారు కూడా మ్యాపింగ్ చేయించుకొని ప్రభుత్వ సహాయం పొందారు కానీ నిజమైన బాధితులు సహాయం అందలేదని రమణ చెప్పాడు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన ప్రతి హామీ సరైన ప్రణాళిక తో అమలు చేసే సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. 17వ డివిజన్ ప్రజలకు తీపి కబురు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో కృష్ణానదిలో వరదలు వచ్చినప్పటికీ ఐదు సంవత్సరాలలో ఎటువంటి ఆర్థిక సహాయం అందించక పోగా ఏ రోజు కూడా వరదల్లో మనల్ని పరామర్శించడానికి వచ్చిన ముఖ్యమంత్రిని నేను చూడలేదు. ప్రజెంట్ ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి వరదలు వచ్చిన వెంటనే పది రోజులు బస్సులో ఉండి పరిపాలన సాగించిన ఘనత మన నారా చంద్రబాబు నాయుడుది అని ప్రజలందరూ హర్షిస్తున్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో 81వ సచివాలయం అడ్మిన్ బాలకృష్ణ, డివిజన్ నాయకులు ముని పోలిపల్లి కృష్ణ, తదితర నాయకులు కొమ్ము వెంకటేశ్వరరావు, గోపాల్ దాస్ రమణయ్య, మూల కొండ, డివిజన్ నాయకులు తదితర తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్నో గొప్ప సిద్ధాంతాలు గల మహనీయుడు గాంధీజీ

**శ్రీ చైతన్య ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి**



**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖనందు గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధేయ వాదాన్ని గురించి పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ సత్యం, అహింస, స్వచ్ఛత ఆత్మ నిర్ధద్ధత, ధైర్యం, శాంతి, మానవతావాదం, ఎన్నో గొప్ప సిద్ధాంతాలు గల మహనీయుడు గాంధీజీ, అహింస ఆయుధంగా సత్యం, ధర్మం సైన్యంగా, చెడు చూడకు, వినకు, అనకు అను నినాదాలే గాంధేయ వాదంగా కీర్తి గాంచిన మహోన్నత వ్యక్తి. నిజాయితీ, నిగ్రహం పవిత్రత, శాకాహారం, స్వీయ క్రమశిక్షణ, సత్యశోధన విశ్వవ్యాప్తమైన ప్రేమ, విశ్వ సోదర భావం మొదలైన విలువలు పాటిస్తూ జీవనాన్ని కొనసాగించారు. అహింసను ఆచరించాలంటే గొప్ప నమ్మకం, ధైర్యం కావాలనీ, ఆలోచనలు, దృష్టి జీవితం యొక్క పనిని సూచిస్తుందని నొక్కి చెబుతుంది గాంధీజం. ఆయన పుట్టిన రోజును అహింసా దినోత్సవంగా జరుపుకుంటు న్నాము. సత్యం వద, ధర్మం చర", అహింస వీటిని పాటించడం వలన జీవితంలో విజయాన్ని, శాంతిని పొందవచ్చు అని ఉద్ఘాటించారు. విద్యార్థులు గాంధీజీ వేషదారణలు ధరించి ఏకపాత్రాభినయం చేస్తూ గాంధేయ మార్గాన్ని భావ వ్యక్తీకరించారు. ఈ కార్యక్రమంలో ఈ జి.యం యం మురళి కృష్ణగారు, ఆర్. ఐ.జె. రాజేష్ బాబు, ఇచ్చార్జులు, ఉపాధ్యాయులు. తల్లి దండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# జెడ్పీ హైస్కూల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**చందర్లపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.. బతుకమ్మ సంబరాలు అంబరాన్ని దాటాయి ఇందులో భాగంగా విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఆనందం వ్యక్తపరిచారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ సాంబశివరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థుల్లో పెంపొందించడం చాలా ముఖ్యమైన అన్నారు. ఇందులో భాగంగా చక్కటి జానపద బతకమ్మ నృత్యాలతో చిన్నారులు సందడి చేసి ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారుగా మనోజ్ఞ చక్కటి అభినయం చేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీ కృష్ణ, వెంకట్, శ్రీలక్ష్మి,జానీ మియా, నాగుల మీరా, జగదీశ్, హేమ, సత్యనారాయణ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.







## 30లోగా ఏపీ జీఎన్ఏ ఎన్నికల ప్రక్రియ పూర్తికి చర్యలు



**అత్యంత పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ**

**ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ (ఏపీ జీఎన్ఏ) ఎన్నికల మొత్తం ప్రక్రియను ఈ నెల 30వ తేదీలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కోఆపరేటివ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న తనను ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారిగా నియమిస్తూ రాష్ట్ర సహకార, సహకార సంఘాల రిజిస్ట్రార్ కమిషనర్ నుంచి తాజాగా మార్గదర్శకాలు అందినట్లు వెల్లడించారు. అసోసియేషన్ బైలాస్, ఏపీ సీఎస్ (ఆర్వోఎస్ఏ) నిబంధనలు-2001 ప్రకారం ఉమ్మడి జిల్లాల ఓటర్ల జాబితాతో అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## శ్రీ చైతన్యలో యాక్టివిటి ఓరియంటెడ్ ఎడ్యుకేషన్







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో "యాక్టివిటి ఓరియంటెడ్ ఎడ్యుకేషన్‌ల్లో భాగంగా ప్రైమరీ విద్యార్థులకు లెమన్ అండ్ ఫ్రాక్షన్, నర్సరింగ్ సరిగ్మెంట్" అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ యాక్టివిటీ ఓరియంటెడ్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులతో చురుకైన అభ్యాసం, విచారణ ఆధారిత అభ్యాసం ద్వారా లోతైన విజ్ఞానాన్ని పొందుతారని, భావ వ్యక్తీకరణకు సహాయ పడతాయి. "ప్రాజెక్ట్ బెస్ట్ లెర్నింగ్ "పద్ధతి అభివృద్ధి చేయడమే ప్రధాన ఉద్దేశం, కుకింగ్ లేకుండా ఆహారాలను ప్రదర్శించారు. లెమన్ అండ్ ఫ్రాక్షన్ అనే అంశం ద్వార విద్యార్థులు నిజ జీవితంలో ఫ్రాక్షన్ ప్రాధాన్యాన్ని తెలియజేయడం, వాటి మధ్య గల సంబంధాన్ని తెలుసుకోవడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడినది నర్సరింగ్ నరిష్మెంట్ అనే కార్యక్రమంలో పౌష్టికాహారం వలన కలిగే లాభాలు, కూరగాయలు, సలాడ్స్ వంటి పదార్ధములలో ఉన్న ప్రోటీన్లు లాంటివి మన శరీరానికి ఎక్కువ మొత్తంలో అవసరమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఈజియం యం.మురళికృష్ణ, ఆర్ఐ జె.రాజేష్ బాబు, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని ఎడ్యుకేషన్ గొప్పతనాన్ని వివరించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999

# జిల్లా స్థాయి పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక



నందిగామ, అక్టోబరు 1, మేజర్ న్యూస్: నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ పోటీలో స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ పవారి మంగళవారం తెలిపారు. అండర్-14 విభాగంలో 1500 వందల మీటర్ల పరుగు పందెంలో ఏ. దేవాంజలి ద్వితీయ స్థానం, 600 మీటర్ల పరుగు పందెంలో వై. విష్ణువర్ధన్ తృతీయ స్థానం, షాట్ పుట్ అండర్-14లో షేక్. రిమ్ షా తృతీయ స్థానం, ఆర్. అభిలాష్ ద్వితీయ స్థానం, వై. విష్ణువర్ధన్ తృతీయ స్థానాలు, అండర్-17 షాట్ పుట్ లో టి. అరవింద్ ద్వితీయ స్థానం, ఎన్. అనూష ద్వితీయ స్థానాలు పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇంతటి ఘనవిజయానికి కారుకులైన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేమూరి. అజయ్ కుమార్, షేక్. యాసిన్, మధు లను ఏజీఎం మురళీకృష్ణ, ఆర్ ఐ వినోద్, ప్రిన్సిపాల్, డీన్ జాన్ బాబు, సి బ్యాచ్ ఇన్చార్జి సుధీర్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం ఉత్సాహంగా నిర్వహించారు.



## 3 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 3 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో 3 వేల మంది భక్తులకు దేవాలయ అన్నదాన కమిటి ఆద్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు. మంగళవారం మాసశివరాత్రిని పురస్కరించుకుని రాజశేఖర స్వామి వారికి వేకువ జామునే ఆలయ అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ ఆద్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు , అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని సామూహికంగా లింగాష్టకం, లలితసహస్ర నామ పారాయణం చేసి స్వామి వారి భక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా ఆలయ అన్నదాన కమిటి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 3 వేల మందికి పైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ సిబ్బందితో పర్యవేక్షించారు.

## పింఛన్ల పంపిణి చేసిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామ పంచాయతీలో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ ఆధ్వర్యంలో తెల్లవారుజామునుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పింఛన్లను పెంచడమేగాక ప్రతి నెల ఒకటో తారీఖు ఇంటికి వెళ్లి ఇవ్వటంతో వృద్దులు, వికలాంగుల మొహం ఆనందంతో వెలిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వంకా కాశి, చీటికీనేటి అయ్యప్ప, పీత రాము, దివి మహేష్, గోపు వెంకట రమణ, బొమ్మిడి ఏడుకొండలు,బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ,గమిడి ఇమ్మానుయేల్, తదితర కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## అంగన్‌వాడి సహాయకుల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం



**మొవ్వ (అక్టోబర్ 1) మేజర్ న్యూస్:** మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలలోని గ్రామాల్లో అంగన్ వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు ఇన్చార్జి సిడిపిఓ డి. సుధారాణి తెలిపారు. ఘంటసాల మండలం చిటుర్పు-4 (మగ్గాల మాలపల్లి ఎస్సీ), తాడేపల్లి-1( బిసి- బి), చల్లపల్లి మండలం చల్లపల్లి-4 (నిమ్మల తోట జనరల్), చల్లపల్లి-10 (జనరల్), మొవ్వ మండలం మొవ్వ-3( జనరల్), మొవ్వ-5( ఎస్సీ), పెద్దముత్తేవి-1( జనరల్), కాజా-4( బిసి- బి), పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలని తెలిపారు. 1 -7- 2024 నాటికి 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోపుగా పూర్తి చేసిన దరఖాస్తులను మొవ్వ సిడిపిఓ కార్యాలయంలో స్వయంగా అందజేయాలని తెలిపారు. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని సిడిపివో తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి





**వత్సవాయి,అక్టోబరు 1, మేజర్ న్యూస్ :** మండలంలోని మక్కపేట గ్రామానికి చెందిన గుడేటి రాజా తండ్రి ఏసియ్య(33) సోమవారం మధ్యాహ్నం సుమారుగా 3.00 గంటల సమయంలో చిల్లకల్లు గ్రామం నుండి మక్కపేట వైపు నడుచుకుంటూ వెళ్ళుతుండగా భీమవరం అడ్డ రోడ్డు దగ్గర వాటర్ ట్యాంక్ సమీపంలో గుర్తు తెలియని వాహనం రోడ్డు ప్రక్కన నడుస్తున్న గుడేటి రాజా అనే వ్యక్తిని ఢీ కొట్టి వెళ్ళడం జరిగింది. ఆ సమయంలో చిల్లకల్లు గ్రామం నుండి మక్కపేట వైపు వస్తున్న మల్లెల జానకిరామ్ గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం మేరకు హుటాహుటిన కుటుంబ సభ్యులు ప్రైవేట్ వాహనంలో క్షతగాత్రుని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించడం జరిగింది.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు విజయవాడ తరలిస్తుండగా గౌరవరం గ్రామం వద్ద సుమారు 6.00 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.ఆ విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో మృతుని భార్య పిర్యాదు చేయగా ఎస్ఐ ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కొరకు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించడం జరిగింది. అనంతరం కేసును విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గ్రీన్ అంబాసిడర్లకు ఘనంగా సన్మానం



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రీన్ అంబాసిడర్ల సేవలు మరువలేనివని మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలోని పనిచేస్తున్న 22 మంది గ్రీన్ అంబాసిడర్లకు.. శాలువాతో పుష్ప గుచ్చం అందజేసి పండ్లు రెండు జతల దుస్తులతో వారిని ఈ ఓ పి ఆర్ డి, బొమ్మసాని శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2014 -19 టీడీపీ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి. చెత్తను సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా గ్రీన్ అంబాసిడర్లు ఏర్పాటు చేయడం జరిగిందని. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్వీర్యం చేసిందని. అన్నారు. గ్రామాలలో పరిశుభ్రంగా ఉంచే ందుకు వారి పాత్ర అమోఘమైందన్నారు. వారిని గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందని. మంచి మనసుతో గ్రీన్ అంబాసిడర్లు సేవలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఈ ఒ పి ఆర్ డి బొమ్మసాని శ్రీనివాసరావుని ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బివై విష్ణు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామారావు, టిడిపి నాయకులు పాలంక మోహన మురళి రెడ్డి, రామినేని వీరాస్వామి నాయుడు, కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## జి కొండూరు గ్రామ సచివాలయంలో స్వచ్ఛతహిసేవ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని జి కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వారు చేసినటువంటి కష్టం సేవ దృక్పథానికి కరోనా లాంటి కష్టకాలంలోవారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బయటకు వచ్చారు. వరదబీభత్సంతో అతలా కుతలం అయినటువం టి గ్రామాలనువారి కష్టంతో రోడ్లు కాలవలు,కానివ్వండి గ్రామాలన్నీ కూడా శుభ్రం చేసిరు మరి వీరి కష్టాన్ని గుర్తించి నా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి గౌరవించి సన్మానం చేసుకోవాలని సూచించారు జి.కొండూరు మండల పంచాయతీ సెక్రెటరీ బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు గ్రామ ప్రెసిడెంట్ మండలి అరుణ, విజయవాడ పార్లమెంట్ మహిళా కార్యదర్శి అంకెం ఇందిర ప్రియదర్శిని.. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట నమోదులో అవకతవకలపై ఫిర్యాదు



**చందర్లపాడు, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ :** పంట నష్ట నమోదు లో అవకతవకుల పై అధికారులకు చందర్లపాడు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ చందర్లపాడు మండలం లోని పున్నవెల్లి, కొడవటికల్లు, పొక్కునూరు, కాసారాబాద, కాంద్రపాడు గ్రామాలలో వాస్తవంగా పంట నష్టపోయిన రైతుల పొలాలు కు నష్టపరిహారం నమోదుచేయకుండా టీడీపీ నాయకుల వత్తిడితో వరద ముంపు కి గురికాని సుబాబుల్ పంటలకు పరిహారం చెల్లించారని, ఈ నమోదులు చేసిన వ్యవసాయ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు తగిన న్యాయం చేయాలని చందర్లపాడు మండల తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమం లో మండల వైస్సార్సీపీ నాయకులు వై ఎస్ ఎన్ ప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరావు,కొండా కృష్ణారెడ్డి,కందుల నాగేశ్వరావు జడ్పీటీసీ ముక్కపాటి నరసింహారావు, గుడేటి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి



**కృత్తివెన్ను అక్టోబర్ 1 మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపున గురై నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సహాయాన్ని తక్షణమే అందించాలని రైతు సంఘం నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు రూ.10 వేలు ప్రకటించిందని ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం వల్ల రైతులకు వనగురిదేమీ లేదని కనీసం రూ.25 వేలు పరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కేవైసీ, ఈకేసి బీమా పథకం లాంటివి కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలన్నారు. 5 ఎకరాల పరిమితిని తొలగించాలన్నారు. రబీ పంటకు విత్తనాలు అపరాలు ఉచితంగా అందించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ చేయని పొలాలను ప్రభుత్వం మరలా చేయించి నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి అజయ్ గౌస్ రైతులు పుప్పాల నరసింహారావు, పోకల వీరాంజనేయులు రైతులు తదితరులు పాల్గొన్నారు.